విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 26, నవంబర్ 2022

జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

జిల్లా సెంట్రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించాలి
ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్,ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ భవన్ ముట్టడి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయ్ స్వామి,చిరంజీవి నేతృత్వంలో విద్యార్థి యువజన విభాగం నాయకులు, విద్యార్థులు,నిరుద్యోగులు ఢిల్లీ పార్లమెంట్ భవన్ సమీపంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కుళ్ళాయ్ స్వామి,చిరంజీవి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని తీసుకురావడాన్ని ఎఐఎస్ఎఫ్ పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు.ఆ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో పార్లమెంట్ మార్చ్ కు పిలుపునివ్వడం జరిగిందని గుర్తు చేశారు. ముందుగా ఢిల్లీ జన్పత్ నుండి విద్యార్థులు నిరుద్యోగులు ర్యాలీగా నిర్వహించారు. అనంతరం జంతర్ మంతర్ వద్ద పోలీసులు అడ్డు కోవడంతో ఏఐఎస్ఎఫ్ నాయకులు పోలీసుల మధ్య వాగ్వివాదం జరిగింది.అనంతరం మీడియతో మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే ప్రతియేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ఎనిమిదేళ్లు గడుస్తున్నా కనీసం లక్ష ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదని ఘాటుగా విమర్శించారు. దేశ వ్యాప్తంగా విద్యా వ్యవస్థను బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యను పెంచి పోషిస్తోందని దీంతో నిరుపేదలు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్ష పండులా తయారైందని ఏకరువు పెట్టారు ప్రధాని నరేంద్ర మోడీ విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని పేద ప్రజలకు విద్యను అందుబాటులోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఎ ఐ ఎస్ ఎఫ్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రమణయ్య, హనుమంతు,ఉమామహేష్,వెంకట్ నాయక్, వినోద్,ఆనంద్, చంద్ర, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి

విశాలాంధ్ర- రాయదుర్గం: నిబద్ధతకు తిరుగులేని నాయకులు పోతుల నాగరాజు కత్తుల నరసింహారెడ్డి వచ్చే ఏడాది మార్చిలో జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో ఉపాధ్యాయ అధ్యాపక ప్రజా సంఘాలు బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులను అఖండ విజయభేరితో నిరంత క్రియా శైలిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. నాగర్జున వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు కార్మిక సంఘాలకు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు పిలుపునిచ్చారు.

శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని కాళికామాత గుడి ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రతి ఒక్కరు సంకల్ప సిద్ధిగా ఒక సైనికుడిగా పనిచేసి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుంటే ఉద్యమ గళం వినిపించ గలిగే నిరాడంబరత నిజాయితీ నిబద్ధతకు తిరుగు లేదని పేర్కొన్నారు. విద్యారంగ సామాజిక సమస్యలపై అహర్నిశలు పోరాటాలు చేసిన వ్యక్తి ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు,కత్తి నరసింహారెడ్డి అని గుర్తు చేశారు. అధికార పార్టీ కోట్లు ఖర్చుపెట్టి తన బలముతో విజయం సాధించాలని ప్రయత్నాలు చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో తాలూకా ఏఐఎస్ఎఫ్ సెక్రెటరీ అంజి, మల్లికార్జున, ఏఐవైఎఫ్ కొట్రేష్, అనిల్ కుమార్, శాంత రాజ్, గుమ్మగట్ట సెక్రెటరీ నరసింహులు, గురుమూర్తి, తిప్పేస్వామి, సిపిఐ కనేకల్ సెక్రెటరీ గౌస్ పీరా, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా దిలీప్ కుమార్

విశాలాంధ్ర -శింగనమల: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్సై సాగర్ గార్లదిన్నె ఒక బదిలీపై వెళ్లగా ఇక్కడ ఖాళీ ఏర్పడింది. ఆస్థానంలో కనేకల్లులో పనిచేస్తున్న ఎస్సై దిలీప్ కుమార్ బదిలీపై శింగనమల పోలీస్ స్టేషన్లో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిశాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు సహకరించండి

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు సహకరించాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వామపక్ష భావాలు కలిగిన తమకు ఓటు వేసి గెలిపించాలని వారి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోపాల్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షురాలు నాగమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర ప్రసాద్ సురేష్ ఉద్దీప్ సింహ బాలా శీన తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-రాప్తాడు: మండల పరిధిలోని సెయింట్ విన్సెంట్ డీపాల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పదవ తరగతి చదువుతున్న బి. జాన్సన్ కుమార్ అత్యంత ప్రతిభ కనబరిచి బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యాడు. ఈనెల 23వ తేదీన అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం జడ్పీహెచ్ఎస్ లో జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు.అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హెచ్ఎం సిస్టర్ అమల, సుపీరియర్ జనరల్ సిస్టర్ జ్ఞానమ్మ, కరస్పాండెంట్ సిస్టర్ జెసింత, పీఈటీ నారాయణరెడ్డి అభినందించారు.

గ్రామోత్సవానికి రూ.10 వేలు విరాళం

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలో 28వ తేదీ జరుగు అయ్యప్ప స్వామి గ్రామ ఉత్సవ శుభ కార్యక్రమానికి పదివేల రూపాయలు విరాళం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి గ్రామోత్సవానికి విరాళం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే అయ్యప్ప స్వామి ఆశీస్సులు మండల ప్రజలందరికీ కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలా ధరులు శివ స్వాములు పాల్గొన్నారు.

సున్నా వడ్డీ పంట రుణాల జాబితా విడుదల

విశాలాంధ్ర-యాడికి: ఖరీఫ్ 2021 సున్నా వడ్డీ పంట రుణాల జాబితాను రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని శుక్రవారం మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఓ మహబూబ్ బాషా మాట్లాడుతూ 2021 సంవత్సరంలో పంట నమోదు చేసుకున్న రైతులందరు సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు ధృవపత్రాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా అభ్యంతరాలు ఏమైనా ఉంటే శనివారం లోపు సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో తెలియపరచాలన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో యం.పి.పి. ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను శుక్రవారం ఎంపిడిఓ బాస్కర్‌బాబు, సూపర్‌డెంట్ బలరామ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద కేంద్రమును మరియు గ్రామ సచివాలయమును తనిఖీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి రామచంద్రారెడ్డి కలిసిన పైలా నరసింహయ్య

విశాలాంధ్ర- తాడిపత్రి: వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకుడు పైలా నరసింహయ్య మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. మొదటగా పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపూర్ జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ స్థితిగతులు పైలా నర్సింహయ్యను అడిగి తెలుసుకున్నారు. అలాగే రాబోవు ఎన్నికల్లో ఉమ్మడి అనంతపూర్ జిల్లా ప్రస్తుత అనంతపూర్ జిల్లా అంతా నియోజకవర్గ స్థాయిలలో కలయ తిరిగి వైఎస్ఆర్సిపి అత్యధిక మెజార్టీతో అన్ని స్థానంలో గెలవాలని పైలా నర్సిం హయ్యకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకుడు కురవ రామ్ శేఖర్ కౌన్సిలర్ రంగనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన మాజీ మంత్రి కాలవ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కట్టె బసప్ప కుమారుడు అఖిలేష్ వివాహం గోవిందవాడ స్వగృహం వద్ద జరిగింది. శుక్రవారం మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, మండల కన్వీనర్ బలరాం రెడ్డి, కొత్తపల్లి మల్లికార్జున, కొత్తపల్లి మహేంద్ర, తిమ్మరాజు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, నాగరాజు స్వామి, యస.జి. వన్నూరు స్వామి, సోమనాథ్ గౌడ్, మహాదేవ, రాతింటి వన్నూరు స్వామి, బంగి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయ సంకల్పయాత్రలో యువనేత కలసిన యువత

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని విజయ సంకల్ప యాత్ర శు క్రవారం మండల పరిధిలోని చీకలగురికి గ్రామపంచాయతీలో ఉరవకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు వై ప్రణయ్ కుమార్ రెడ్డి విజయ సంకల్ప యువత కలసి పూలమాలలు వేసి శాలువా తో సన్మానించారు.

తోపుదుర్తి సోదరుల మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది

- చేతనైతే జాకీ పరిశ్రమను వెనక్కు తీసుకురండి
- రూ. 10 కోట్ల డిమాండ్‌తోనే జిల్లాలో లేకుండా పోయింది
- వేల మంది పొట్ట కొట్టిన వైసీపీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి
- ఎమ్మెల్యే పై సుమోటో కేసు నమోదు చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: చేతనైతే జాకీ పరిశ్రమను వెనక్కు తీసుకు రావాలని సీపీఐ నాయకులపై అవాకులు చవాకులు పేలితే సహించమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారికి ప్రక్కన జాకీ దుస్తుల పరిశ్రమకు 2017 లో టీడీపీ ప్రభుత్వం 26 ఎకారాల భూమిని కేటాయించి 2018 లో రిజిస్ట్రేషన్ చేయించిన విషయం తెలిసిందే. అయితే 2019 లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి 10 కోట్ల రూపాయలు డిమాండ్ చేయడంతో జాకీ పరిశ్రమ వెనక్కు వెళ్ళినట్లు ప్రముఖ దినపత్రికలు,ప్రసార మాధ్యమాలు ఘోషించడంతో మూడు రోజుల క్రితం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ, కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ సహా పలువురు నాయకులు జాకీ పరిశ్రమ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.ఈ నేపధ్యంలో రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన సోదరుడు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ ను విమర్శించడంతో సీపీఐ నాయకులు రాప్తాడు ఎమ్మెల్యే పై విరుచుకు పడ్డారు.రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి 10 కోట్లు డిమాండ్ చేయడంతోనే జాకీ పరిశ్రమ వెనక్కు వెళ్లిందని వేలాది మంది జీవనోపాధిని మంటగలిపిన అతని పై సుమోటోగా కేసు నమోదు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ సహా పలువురు ఆపార్టీ నాయకులు శుక్రవారం డిఎస్పీ ప్రసాద్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నిర్వాకంతోనే జాకీ దుస్తుల పరిశ్రమ వెనక్కు వెళ్లిందని తద్వారా కరువుజిల్లాలో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 12 వేల మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి 2019 న చెన్నేకొత్తపల్లిలో అప్పటి మంత్రి శంకర్ నారాయణ సమావేశానికి వెళ్తూ మార్గమధ్యంలో జాకీ పరిశ్రమ నిర్మాణ పనులు చూచి అర్ధాంతంగా ఆపేయాలని తన గూండాలు, అనుచరులను పురమాయించినట్లు వైసీపీ వర్గాలే చెబుతున్నాయని స్పష్టం చేశారు.జిల్లాలో జాకీ పరిశ్రమ నిర్మాణం జరిగితే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని సీపీఐ నేత రామక్రిష్ణ మీడియా ప్రస్తావించారని దీంతో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన సోదరుడు చంద్ర శేఖర్ రెడ్డి జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. వేలాది మంది పొట్టలు కొట్టిన తోపుదుర్తి సోదరుల మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విమర్శించారు. ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు ప్రతిపక్ష పార్టీలు నాయకులు స్పందించి అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను విమర్శించడం సర్వ సాధారణమని అంత మాత్రాన ప్రతి పక్ష పార్టీ కార్యాలయాలు ముట్టడిస్తామని మీడియా సమావేశాల్లో చెప్పడం దారుణమన్నారు.తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయినంత మాత్రాన వాళ్లంతా తోపులు కారని సీపీఐ తో పెట్టుకుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను నిలదీసే హక్కు ప్రతిపక్ష పార్టీలకు ఉందన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల పక్షాన వైసీపీ తో కలసి ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని ఇప్పటికీ తమపై కేసులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. తోపుదుర్తి సోదరులు ఒకప్పుడు టీడీపీ అనంతరం కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వైసీపీ లో ఉన్నారని 2024 లో ఎమ్మెల్యే టిక్కెట్ రానిపక్షంలో వేరొక పార్టీలో చేరతారని ఎద్దేవా చేశారు. అలాంటి చరిత్ర కలిగిన మీరు సీపీఐ నేత రామక్రిష్ణ టీడీపీ కి అమ్ముడు పోయాడని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కురుబ కులానికి చెందిన వారి ఇల్లు కబ్జా చేసి అనుభవిస్తున్నాడని ఏకరవు పెట్టారు.సీపీఐ నేత రామక్రిష్ణ 1994 లో ఎమ్మెల్యేగా 5 ఏళ్లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడని అయితే ఇప్పటి వరకు దేశంలో ఆయనకు ఎక్కడా సొంత ఇల్లు కూడా లేదని స్పష్టం చేశారు. సీపీఐ ఉద్యమ పార్టీ అని దేశంలో,రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, దురాగతాలను అడ్డు కునే ప్రయత్నంలో భాగంగా లౌకిక పార్టీలతో కలసి పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రధాని మోదీకి దాసోహమయ్యాడని దేశంలో బిజెపి,రాష్ట్రంలో వైసీపీ కి వ్యతిరేకంగా పోరాడేందుకు టీడీపీ,జనసేన, సీపీఎం, కాంగ్రెస్ ఇతర ప్రతి పక్ష పార్టీల నాయకులతో చర్చిస్తామని తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ ను సైతం సంప్రదిస్తామన్నారు.తక్షణం జాకీ పరిశ్రమను తిరిగి రప్పించేలా చర్యలు చేపట్టాలని అంతే కాకుండా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన సోదరుడు చంద్ర శేఖర్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలను, అభివృద్ధి కార్యమాలను అడ్డుకుంటే ఏ పార్టీనైనా ఎదురిస్తామని ఎంతటి త్యాగాలకైనా సీపీఐ శ్రేణులు వెనుకాడబోరని తేల్చి చెప్పారు. జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ అతివృష్టి అనావృష్టి తో నిత్యం కరువు కాటకాలకు అలవాలమైన అనంతపురం జిల్లాకు పరిశ్రమలు వచ్చినట్లయితే నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆశపడుతున్న సమయంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తన స్వార్థం కోసం 10 కోట్లు డిమాండ్ చేసి జాకీ పరిశ్రమ లేకుండా చేశాడని దుయ్యబట్టారు. రాప్తాడు ఎమ్మెల్యే చేసిన ఇలాంటి దుర్మార్గమైన చర్య మరే ఇతర పార్టీల నాయకులు చెయ్యకూడదని అతని పై సుమోటో కేసు నమోదు చేయాలని డిఎస్పీ ని డిమాండ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామక్రిష్ణ, లింగమయ్య, కేశవరెడ్డి, రమణ, నారాయణ స్వామి, రాజేష్ గౌడ్, మల్లికార్జున గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామంజినేయులు, ఆపార్టీ నగర సహాయ కార్యదర్శి అల్లిపీర,నాయకులు ప్రభాకర్, చిత్రచేడు రామాంజినేయులు, శ్రీకాంత్,రాము తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతల కనుసన్నల్లోనే కర్ణాటక కల్తీ డీజిల్ దందా

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వైసీపీ నాయకుల కనుసన్నల్లో కర్ణాటక నుంచి పెద్దఎత్తున అక్రమ, కల్తీ డీజిల్ రాయలసీమలోని ఆర్టీసీ డిపోలకు చేరుతోందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. శుక్రవారం ఆయన అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండల టీడీపీ నాయకులతో కలిసి కర్ణాటక సరిహద్దులో ఉన్న కల్లుదేవనహళ్లి పెట్రోల్ బంకును తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందిని అడిగి వాస్తవాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడే విలేఖర్లతో మాట్లాడారు. వైసీపీ నాయకులు కొంతమంది అధికారుల సహకారంతో సరిహద్దులోని పెట్రోలు బంకుల పేరుతో పత్రాలు సృష్టించి ఆర్టీసీ డిపోలకు అక్రమంగా కల్తీ డీజిల్ సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కల్లుదేవనహళ్లి వెంకటసాయి ఫిల్లింగ్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తే, రాయదుర్గం ఆర్టీసీ డిపోకి డీజిల్ సరఫరా చేసినట్లు వాటిల్లో ఎక్కడా లేదన్నారు. అంటే వేరేచోటినుండి డీజిల్ తరలించి, రికార్డుల కోసం సదరు బంకు పేరు వాడుకున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దగ్గర పనిచేసే గుంతకల్లుకు చెందిన ఒక వ్యక్తి ఈ అక్రమదందా నడుపుతున్నట్లు కాలవ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ సర్పంచ్లు ఎస్పీ నాగరాజు, దేవేంద్రప్ప, తెలుగు రైతు తాలూకా అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, టిడిపి నాయకులు సోమనాథ్ గౌడ్, రాతింటి వన్నూరు స్వామి, ఎస్ జి వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న సీసీ రోడ్లను పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలు ఉండే విధంగా కాంట్రాక్టర్లు, అధికారులు నిర్మించాలని ఉరవకొండ సర్పంచ్ మీనుగా లలిత, ఎంపీపీ చంద్రమ్మ, జడ్పిటిసి సభ్యురాలు పార్వతమ్మ తెలిపారు. శుక్రవారం పట్టణంలో జరుగుతున్న రోడ్డు పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ శివరామిరెడ్డి కాలనీలో కోటి రూపాయలు, ఎస్ఎల్ఎన్, డ్రైవర్స్ కాలనీలో మరో కోటి రూపాయలు మాస్టర్ సివివి నగర్ లో 70 లక్షల రూపాయలు నిధులతో పనులు పూర్తి కావడం జరిగిందని, వీరశైవ నగర్ లో దాదాపు 70 లక్షల రూపాయలుతో రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. నాయకులు బసవరాజు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, ఉప సర్పంచ్ వన్నప్ప, వార్డు సభ్యులు ప్రభాకర్, వైసిపి నాయకులు ఓబన్న, అంజి నేయులు, విశ్వనాథ్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-గుంతకల్లు : మండల సమీపంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా స్వామివారికి కళ్యాణోత్సవం ఊరేగింపు నిర్వహించారు.ఈ సంద ర్భంగా శుక్రవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా స్వామివారికి షష్టి పూజలు యజ్ఞ హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు హరిప్రసాద్ తెలిపారు.

సహాయ కార్యదర్శిగా రాంభూపాల్ రెడ్డి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలో కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన రాంభూపాల్ రెడ్డికి చోటు దక్కింది. శుక్రవారం ఆ పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీ లో కంబదూరు మండలం వెంకటం పల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త రాంభూపాల్ రెడ్డికి పిసిసి రాష్ట్ర కమిటీ లో సహాయ కార్యదర్శిగా నియమించారు. అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార సమన్వయకర్తగా పనిచేసిన రాంభూపాల్ రెడ్డికి రాష్ట్ర కమిటీ లో చోటు దక్కడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు . ప్రతిపక్షంలో అనేక పోరాటాలు చేసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల మన్ననలు పొందారు. ఈ క్రమంలో రాష్ట్ర కమిటీలో చోటు దక్కడం పట్ల రాంభూపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, సాకే శైలజనాథ్ లకు ఆయన తన ధన్యవాదాలు తెలిపారు.

జాతీయస్థాయిలో విజేతలుగా నిలవాలి

విశాలాంధ్ర-రాప్తాడు: సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ జాతీయ పోటీలలో పాల్గొనే ఏపీ బాల, బాలికల జట్ల విజేతలుగా నిలవాలని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎల్ఆర్ మౌర్య తెలిపారు. శుక్రవారం క్రీడాకారులకు కర్నూలులోని మాంటిస్సోరి స్కూల్ 'ఎ' క్యాంప్ స్కూల్లో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. మాంటిసోరి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి రమాజ్యోతి, సాఫ్టుబాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఎల్ఆర్ మౌర్య, ట్రెజరర్ శ్రీకాంత్ తోరాట్ , ఏపీ సీఈఓ సి. వెంకటేశులు, సీ.ఈ.ఓ, జాయింట్ సెక్రెటరీ శోభన్ బాబు, టోర్నమెంట్ ఆర్గనైజర్ జాకీర్ హుస్సేన్, ఏపీ ప్రధాన కార్యదర్శి సి. నాగేంద్ర, కర్నూలు కార్యదర్శి విజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమా జ్యోతి మాట్లాడుతూ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు కర్నూలు పట్టణంలో మా పాఠశాల వేదికగా జరగడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఎల్ఆర్ మౌర్య మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ సహాయ సహకారాలతో ఈ సాఫ్ట్ బాల్ క్రీడ ను ఏపీలో మరింత అభివృద్ధి చెందాలన్నారు. చేస్తామని తెలియజేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు కుబేర్, కేశవమూర్తి, గోపాల్ రెడ్డి, చంద్ర, కోచ్ లు సాయి, అశోక్, బద్రి ,జగదీష్, మహేష్, సింహాద్రి, లక్ష్మీ కళ్యాణ్ ,లోకేష్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మాది రైతు పక్షపాత ప్రభుత్వం

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం అనంతపురం రూరల్ మండలం గొల్లపల్లి గ్రామంలోని వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రం వద్ద నిర్వహించిన జిల్లా స్థాయి డా.వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఆర్డీవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ సర్వే పూర్తి చేసుకున్న రైతులకు భూహక్కు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా వందేళ్ళ అనంతరం డా.వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద భూముల రీ సర్వే చేపడుతున్నారన్నారు. రాజకీయ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా భూముల రీ సర్వే చేయడం జరుగుతోందని, భూమి సాగులో ఉన్నవారికి శాశ్వతంగా భూ హక్కులు కల్పించేందుకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకాన్ని సీఎం జగనన్న అమలు చేస్తున్నారన్నారు.

అభివృద్ధి ధ్యేయంగా సీఎం జగన్ పాలన

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగుతుందని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఉరవకొండ పట్టణం సివివి నగర్ లో నూతన సిసి రోడ్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం పాలన చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సిసి రోడ్లకు నిధులు మంజూరు చేసి గ్రామాల యొక్క రూపు రేఖలను మార్చి వేశారన్నారు. ఒకవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు పేదలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చేశారని తెలిపారు. జగన్ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఉరవకొండ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ యాదవ్ తో పాటు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, యువనేత భీమిరెడ్డి, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 26, నవంబర్ 2022

మధ్యాహ్న భోజనం ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కదిరి: కదిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో 25 మంది విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత అస్వస్థతకు కా రణమైన మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉపేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం భోజనం తిన్న అనంతరం విద్యార్థులు వాంతులు , కడుపు నొప్పితో ఇబ్బంది పడుతున్న విద్యార్థులను వైద్యం కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అనంతరం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సంఘటన సంబంధించి మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ తో పాటు ప్రధానోపాధ్యాయురాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఓటరుగా నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-సికేపల్లి: రాప్తాడు నియోజకవర్గం సికేపల్లి మండలంలో పట్టభద్రుల ఓటు కు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్గా నమోదు చేసుకోవాలని వైయస్సార్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్ర రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలుస్తూ వైసిపి అభ్యర్థి అయిన తమకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 9వ తేదీ తో ఓటరు నమోదు ప్రక్రియ రెండో విడత ముగుస్తుందని, అందువల్ల గ్రాడ్యుయేషన్ అక్టోబర్ 2019 పూర్తి చేసిన వారు నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే పశ్చిమ రాయలసీమ జిల్లాల పరిధిలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి నమోదు ప్రక్రియను ఇస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెన్నె కొత్తపల్లి మండల కేంద్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి, వెన్నపూస లోకేశ్వర్ రెడ్డి, వెన్నపూస హరినాథ్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, సాని పల్లి నరసింహులు, బొగ్గు సిద్ధప్ప, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం

విశాలాంధ్ర-బుక్కపట్నం: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసి త్వరితగతిన ఇల్లు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని హౌసింగ్ పీడీ నాగరాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో హౌసింగ్, వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసి, బిల్లుల్లో ఎటువంటి జాప్యం రాకుండా బిల్లులు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. డిసెంబర్ 15వ తేదీ లోపల ఇంటి పునాదులు పూర్తి అయ్యేలా అధికారుల చర్యలు చేపట్టి అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, తహసిల్దార్ నటరాజ్ ,ఎంపీడీవో శ్రీనివాసులు , హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, అగ్రి అడ్వైజరీ చైర్మన్ వెంకట చౌదరి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-కదిరి: ఎర్రగుంట్లపల్లి జగనన్న కాలనిలో విషాదం చోటు చేసుకుంది.జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న గొర్ల కాపరి రామకృష్ణ కుమారుడు ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆటోమొబైల్ రెండవ సంవత్సరం చదువుతూ గురువారం రాత్రి ఫ్యాన్ కు ఉరి వేసుకుని మృతి చెందారు.గొర్రెలు కోసం ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డులో గొర్రెలను కాపలాగా విద్యార్థి పడుకునేవాడు.రాత్రి పడుకునే ముందు తన తండ్రి మొబైల్ విషయంలో మందలించాడాన్ని మనస్థాపనతో మృతి చెందినట్లు తెలుస్తోంది. కదిరి పట్టణ సీఐ తమ్మిశెట్టి మధు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

ప్రతి ఇంటికి నీటి కొళాయి

విశాలాంధ్ర-నల్లమాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రజలు ఆరోగ్యం గా జీవించాలని నెపంతో మండల పరిధిలోని కురుమాల,గంగాపురం, చౌటకుంటపల్లి గ్రామాలలో జలజీవన మిషన్ పథకం ద్వార ఇంటింటా నీటి కొలాయిలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్ డబ్ల్యూఎస్ జేఈ శశికళ పేర్కొంది. శుక్రవారం గ్రామ సచివాలయం లో జలజీవన్ మిషన్ పథకం పై అవగాహన సదస్సు గ్రామ సర్పంచ్ లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలాయిలు బిగించడం ద్వార స్వచ్ఛమైన నీరు అందుతుందని వాటి నీటిని త్రాగడం వలన ఆరోగ్యం గా ఉండచ్చున్నారు. పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ బేగ్, అసిస్టెంట్ ఇంజనీర్ భాస్కర్, జలజీవన మిషన్ డివిజన్ టీమ్ లీడర్ కిషోర్, గాయిత్రి, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - హిందూపురం : మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు ఇందిరానగర్ లో 80 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం ను శుక్రవారం ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ ప్రారంభించారు. ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ. కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్లు బలరామిరెడ్డి, జబిఉల్లా, కౌన్సిలర్లు అయూబ్, మల్లికార్జున, జయప్ప, మల్లికార్జున గౌడ్, గిరీష్, నాగేంద్ర బాబు, రోషన్ అలీ, మణి, రహమద్బి, వెంకటేశ్వర రెడ్డి, బాబుతో పాటు వైసీపీ శ్రేణులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: జనసేన పార్టీ అభివృద్ధికి పార్టీ కార్యకర్తలు కృషి చేసినప్పుడే విజయం చేకూరుతుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం చిలకం స్వగృహంలో పట్టణంలోని 32వ వార్డు దుర్గా నగర్ కు చెందిన పది కుటుంబాల సభ్యులు జనసేన పార్టీలో చేరారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని నాలుగవ సచివాలయము మరియు పురాళ్లపల్లి సచివాలయము లో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్యూను శుక్రవారం జడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా షెడ్డు నాణ్యత గురించి సచివాలయ సిబ్బందితో మరియు అధికారులతో చర్చించడం జరిగింది. అలాగే షెడ్డులో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ ఎరువు తయారుచేయు విధానం గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ శివారెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పొలాలకు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్డు

విశాలాంధ్ర-తలుపుల: ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ఆదేశాల మేరకు తలుపుల మేజర్ పంచాయతీ సర్పంచ్ శ్రీలత ఆధ్వర్యంలో బురుజు పల్లి, మాడిక వాండ్ల పల్లి గ్రామాలలోని రైతులు పొలాలకు పోయే దారి లేకుండా ఉంటే మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ డీకే బాబు తెలిసిన వెంటనే గ్రావెల్ రోడ్స్ పూర్తిస్థాయిలో వేయించినటువంటి ఉప సర్పంచ్ డీకే బాబుకు ఈ మేరకు స్థానిక గ్రామస్తులు రైతులు, సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.

రైల్వే అండర్ బ్రిడ్జ్ శుభ్రపరిచిన కౌన్సిలర్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పోతుకుంట రోడ్డు రైల్వే గేట్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద గత కొన్ని రోజులుగా ఊటనీరు అధికము కావడంతో వాహనదారులకు పాదచారులకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమాచారం అందుకున్న 21 వ వార్డు కౌన్సిలర్ కత్తే ఆదిలక్ష్మి తో పాటు వార్డు ఇంచార్జ్ వైసీపీ నాయకులు కత్తే పెద్దన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున దృష్టికి తీసుకొని పోగా వారు వెంటనే స్పందించి సౌత్ వెస్ట్రన్ రైల్వే సిబ్బంది సిబ్బందికి తెలియజేయడంతో శుక్రవారం తక్షణమే వారు స్పందించి నీరు నిల్వ ఉన్న వాటిని, చెత్తాచెదారాన్ని కూడా తొలగించారు. ట్రాక్మెన్ వినోద్, రైల్వే కార్మికులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, పర్యావరణ కార్యదర్శి శంకర్, మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ భాష ల సహకారముతో శుభ్రపరచడం పట్ల,ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేశారు.

వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - అగళి : స్థానిక ఆర్కే కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన మధూ డి గ్రామ నివాసి చిక్కన్న వివాహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై నవ దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు స్టూడియో శ్రీనివాస్, మడకశిర నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, రోళ్ల, అగళి మండల ప్రధాన కార్యదర్శులు జీకే ఈరన్న, జయన్న, మైనార్టీ నాయకులు షౌకత్ అలీ, నారాయణప్ప రెడ్డి, మూర్తి ,రంగప్ప ,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కూలీ ఏది?

- ఉపాధి హామీ బిల్లులు బడుగులకు శాపం
- వేధిస్తున్న నిధుల సమస్య
- పండ్ల తోటలకు చేయూత కరువు
- పట్టు పరిశ్రమకు షెడ్లకు కష్టకాలం
- నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

విశాలాంధ్ర-లేపాక్షి: వారం రోజులు పని చేసి మరో వారంలో బిల్లులు తీసుకొని జీవనాధారం చేసుకొని జీవించే నిరుపేద ఉపాధి కూలీలపై చేసిన పనులకు బిల్లులు రాక జీవనం ఇబ్బందిగా మారి గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి బిల్లులు శాపంగా మారింది మండల వ్యాప్తంగా ఉన్న 12 పంచాయతీలలో సుమారు 3500 మంది కూలీలు ఉండగా అందులో ఉపాధి పని చేసిన వారు 2600 మంది కి 3 నెలలుగా బిల్లులు అందక నాన్న ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలోని కూలీలు అయితే ఉపాధి బిల్లులు రాకపోవడంతో ఈ పనిని వదిలి పట్టణాలకు వెళ్లి దినసరి కూలీగా పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటి వాటి సంరక్షణకు నీటిని చెట్లు కందించే కూలీల పరిస్థితి కూడా అలాగే మారింది సుమారు 16 నెలల బిల్లులు ఆ కూలీలకు చెల్లించవలసి ఉంది కనీసం ఇంతవరకు కార్యాలయం చుట్టూ కూలీలు తిరిగిన ఉపాధి పనులకు నిధులు కేటాయింపు జరగలేదని అధికారులు చెప్పడమే తప్ప బిల్లు అందడం లేదని కూలీలు ఆవేదన చెందుతున్నారు. 2015 నుండి ఉపాధి కూలీలకు అందాల్సిన పనిముట్లు మెడికల్ కిట్లు తదితర వసతులు కూడా కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పాలి.

పండ్ల తోటలకు చేయూత కరువు: మండల వ్యాప్తంగా పండ్ల తోటలు సాగు చేసి ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణలో పండ్ల చెట్ల సంరక్షణకు నిధులు కేటాయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నాయి. లేపాక్షి మండలంలో ఉపాధి ద్వారా 142 మంది పండ్ల తోటల రైతులకు గత రెండు సంవత్సరాలుగా బిల్లులు అందడం లేదు రైతు అప్పులు చేసి మరి చెట్ల పెంపకం చేపడుతున్నారు. మామిడి చింత జామ నేరేడు సపోటా వీటికి సంబంధించిన వాటరింగ్ దుక్కి దున్నడం ఎరువులు అంతర పంటలు తదితర పనులకు బిల్లులు అందక తోట్ల నిర్వహణ కష్టంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టు పరిశ్రమ షెడ్డు కు కష్టకాలం: మండలంలోని లేపాక్షి సిరివరం మనేంపల్లి పులమతి కంచి సముద్రం తదితర పంచాయతీలలో మల్బరీ సాగు రైతులు ఎక్కువగా పండిస్తూ ఉంటారు పట్టు పరిశ్రమ షెడ్లు ఏర్పాటు చేసుకొని జీవనం సాగించే రైతన్నకు షెడ్ల బిల్లులు సరి అయిన సమయంలో రాక ఎక్కడికక్కడ నిర్మాణాల అయిపోతున్న ఉపాధి ద్వారా అందాల్సిన షెడ్ల నిర్మాణ బిల్లులు రెండు సంవత్సరాల నుండి అందకపోవడంతో కొత్తగా షెడ్ల ఏర్పాటు చేసుకునే రైతులు నిర్మాణాలకు వెనకడుగులు వేస్తున్నారు వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోతే పట్టు పరిశ్రమ ఏ ప్రాంతంలో నిలుచుకోవడం కష్టంగానే కనపడుతుంది.

సాయం అందిస్తే మరింత సాగు చేస్తాం

షేక్ బాబా ,లేపాక్షి

లేపాక్షిలో నాకున్న పొలంలో పండ్ల తోటలు సాగు చేయాలని ఉపాధి అధికారులు సూచిస్తే మామిడి చింత సాగు చేశానని వాటికి సక్రమంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిల్లులు అందిస్తే మరింత సాగు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఉపాధి ద్వారా మరిన్ని పనులు కూడా పొలాలలో పనులు చేపడితే రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాడు అన్నారు బిల్లుల రాణి కూలీలకు కూడా వెంటనే బిల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కుటుంబ జీవనం కష్టంగా ఉంది.

గంగాధరప్ప, లేపాక్షి

ఉపాధి పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లకు నీటిని పోసిన పనులకు నాకు 3 నెలల బిల్లులు రావాల్సి ఉంది బిల్లుల రాకపోవడంతో కుటుంబ పోసిన ఇబ్బందిగా మారి వేరొక పనులకు పోయి జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మా బిల్లుల చెల్లించి నాకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

రోడ్డు ప్రమాదంలో ఒకరుమృతి...మరొకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కోడూరు44 వ జాతీయ రహదారి లో శుక్రవారం ద్విచక్ర వాహనం, ఢీకొన్న సంఘటనలో సాయి చరణ్(22) మృతి చెందగా మృతుని తల్లి నాగజ్యోతి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. సీఐ వేణుగోపాల్ తెలిపిన వివరాలు, హిందూపురం పట్టణం మోడల్ కాలనీకి చెందిన నాగజ్యోతి ఆమె కుమారుడు సాయి చరణ్ స్కూటీలో హిందూపురం నుంచి సత్యసాయి జిల్లా పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లారు. అనంతరం అక్కడ్నుంచి హిందూపురం వైపు వెళుతుండగా జాతీయ రహదారి కోడూరు మలుపు వద్ద అతివేగంగా వస్తున్న లారీ, ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సాయి చరణ్(22)మృతిచెందగా తల్లి నాగజ్యోతికి తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం గాయాల పాలైన ఆమెను 108 వాహనం ద్వారా హిందూపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు, మృతి చెందిన సాయిచరణ్ పార్థివ దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం పై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన: విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు వేయకపోవడం వల్లనే తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి, సత్య సాయి జిల్లా పుట్టపర్తిని సందర్శించడానికి భక్తాదులు, వీఐపీలు తరచూ వస్తూపోతూ ఉంటారు, ఈ నేపథ్యంలో ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదు అంటూ స్పీడ్ బ్రేకర్లు, విద్యుత్ దీపాలు, ప్రమాద హెచ్చరికలు జారీ చేసే విద్యుత్తు లైట్లు వెంటనే అమర్చాలని నినాదాలు చేశారు, గాయపడిన వారికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొని సంఘటన స్థలం వద్ద గంటపాటు ధర్నా నిర్వహించారు. స్పందించిన,సిఐ వేణుగోపాల్జాతీయ రహదారి కోడూరు వద్ద కూడలిలో స్పీడ్ బ్రేకర్లు అమర్చి వాహనాలు వేగంగా వెళ్లకుండా చర్యలు చేపట్టారు దీంతో స్థానికులు ధర్నా వి రమింప చేశారు.

అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌కు రెండు కళ్లు

విశాలాంధ్ర-గోరంట్ల: అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండు కళ్ళుగా భావించి ఆంధ్రప్రదేశ్లో ఆదర్శవంతమైన పాలన కొనసాగిస్తున్నారని పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గోరంట్ల పట్టణంలోని మూడో వార్డు నాలుగో వార్డు లో గల రెడ్డి వారి వీధి గర్ల్స్ హైస్కూల్ వీధి బస్టాండ్ ప్రాంతంలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళుతూ ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా గత మూడేళ్లలో అందిన సంక్షేమ పథకాల ను వివరిస్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించండి అక్క, చెల్లి, తల్లి అంటూ... గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు, ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కుమ్మర వీధిలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు ఆ ప్రాంత ప్రజలు కోరారు. తప్పనిసరిగా డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని, విద్యుత్ స్తంభాలు ఎక్కడైనా దెబ్బతింటే వెంటనే అధికారులు దృష్టి తీసుకువచ్చి ప్రమాదాలు జరగకముందే మార్చాలని ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, ఎంపీపీ ప్రమీల మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్, మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, వైస్ ఎంపీపీలు నాగభూషణ్ రెడ్డి, రామ లక్ష్మమ్మ సత్యనారాయణ, వైఎస్ఆర్ సీపీ నాయకులు జొన్న ఆంజనేయులు, సమరసింహారెడ్డి, వార్డు సభ్యులు రంగారెడ్డి, మిక్చర్ కృష్ణారెడ్డి, సుభాన్ సాబ్, సమీవుల్లా, సర్పంచ్ వాసుదేవ నాయక్, చిన్న గంగప్ప, వినోద్ కుమార్, సాయి కృష్ణ, భాస్కర్ రెడ్డి, చిన్నపరెడ్డి, భక్తర్, సుబ్బారెడ్డి తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మంచి భవిష్యత్ ఇవ్వాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఉపాధ్యాయులే ఇవ్వాలని శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జి డిఈఓ మీనాక్షి దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లిప్ శిక్షణా తరగతులను వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆర్పీలు మదన్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రేమ్ సాయిలు ఆయా సబ్జెక్టులలో గల మెలుకువలను లను తెలియజేశారు. ఆయా సబ్జెక్టులలో పాఠ్యాంశాల బోధన తీరు యొక్క వివరాలను కూడా తెలియజేశారు. ఈ శిక్షణా తరగతులు శనివారంతో ముగుస్తాయని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ డిఇఓ మీనాక్షి దేవి మాట్లాడుతూ నేడు ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అన్ని సదుపాయాలను కలిగించిందని, ఆ సదుపాయాలను విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా సద్వినియోగం చేసుకున్నప్పుడే అనుకున్న విజయం లభిస్తుం దన్నారు. మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ నాయక్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇటీవల రెండు రోజుల క్రితం బుక్కరాయ సముద్రంలో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో అండర్ 17 బాస్కెట్బాల్ విభాగంలో పట్టణంలోని సుందరయ్య నగర్ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి విజయ్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు శుక్రవారం పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ రెడ్డి,వీర లు తెలిపారు.

సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని సచివాలయాన్ని డిపిఓ విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డును పరిశీలించి సచివాల సిబ్బందితో సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేస్తూ సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈవో ఆర్ డి ఇందిరాబాల, సర్పంచ్ నాగలక్ష్మి రాజు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలం లోని పులేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రభాకర్ రావు కృషి తో పుట్టపర్తి లో గల అల్ట్రా విజన్ ఐ కేర్ సంస్థ వారి ఆధ్వర్యంలో లో పులేరు గ్రామం లో పంచాయతీ ప్రజలకు అందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సంస్థ వారినీ పులేరు సర్పంచ్ ప్రభాకర్ రావు కోరిక మేరకు ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు చేయాలని కోరగా వారు శుక్రవారం పులేరు గ్రామం సచివాలయంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఆపరేషన్ అవసరం వున్న వారికి అలాంటి వారందరికీ ఉచితంగా కంటికి ఆపరేషన్ కూడా పుట్టపర్తి లో గల అల్ట్రా విజన్ ఐ కేర్ హాస్పిటల్ నందు చేయించడం జరుగుతుందని సర్పంచ్ ప్రభాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో పులేరు సర్పంచ్ ప్రభాకర్ రావు, ఎంపీటీసీ తహరభి హైదర్ వలి, అల్ట్రా విజన్ ఐ కేర్ యాజమాన్య సిబ్బంది డాక్టర్లు, నర్స్ అలాగే పంచాయతీ కార్యదర్శులు శంకర, యోగి, ఏ ఎన్ ఏం, ఈశ్వరమ్మ, శ్రీదేవి, ఎం ఎల్ హెచ్ పీ శిల్పా, సెరికల్చర్ సహాయకులు ఇనయతుల్ల, హై స్కూల్ చైర్మన్ మధుసూధన్, వార్డ్మెంబర్ రసులప్ప, హనుమంతు రెడ్డి, ప్రజలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకుడి మృతికి ఘన నివాళి

విశాలాంధ్ర-రొద్దం: మండల కేంద్రంలో మైనార్టీ నాయకుడు ప్యారిజాన్ 70 సంవత్సరాలు గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు పెనుగొండ మాజీ ఎమ్మెల్యే బికే పార్థసారథి, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ చిన్నప్పయ్య, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, దేశం అధికార ప్రతినిధి ఎస్ నరసింహులు, మాజీ సర్పంచ్ నారాయణ, కేన్ మురళి, నజీర్ భాష, రుద్ర తదితరులు పూలమాల లు సమర్పించి ఘన నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

యాచకులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆర్టిసి బస్టాండ్ రోడ్డు వద్ద యాచకులకు పేదలకు బాటసారులకు శుక్రవారం సత్య సాయి భజన మండలి సేవాదళ్ సభ్యులు లక్ష్మీనారాయణ, సాంబశివుడు, రామాంజనేయులు, ఆదిశేషు, కాకుమాని సాగర్, శీన తదితరులు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భగవాన్ సత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు సందర్భంగా ఈ దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సాంబశివుడు, ఆచారి, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, కాకుమాని విద్యాసాగర్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అందరికీ న్యాయం చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కదిరి గేటు వద్ద రెండు వరసల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రజాహిత కార్యాలకు ఉపయోగించే నిమిత్తం అక్కడ ఉన్న లబ్ధిదారులందరికీ కూడా న్యాయం చేకూర్చుతామని ఆర్డిఓ తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులందరికీ కూడా సమావేశాన్ని నిర్వహించారు. లబ్ధిదారులం దరూ అవార్డు ఎంక్వైరీ కి హాజరైన తెలియపరిచిన డాక్యుమెంటరీ సాక్షాలను సమర్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమములో డీఏవో కతిన్ కుప్రా, తాసిల్దార్ నీల కంటారెడ్డి ,ఉప తహసిల్దార్ అంపయ్య, 130 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

పిహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కేబిహళ్లి పీహెచ్సీ ని శుక్రవారం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ. డా,, మంజుల వాణి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా డెలివరీ, స్టోర్, స్టాఫ్నర్స్ రూములను తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. యూ డి సి. విరుపాక్షి, ఆయుష్ వైద్యాధికారిణి షఖీలాభాను, ఫార్మసిస్ట్ తిమ్మారెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ నాగభూషణ, స్టాఫ్ నర్స్ లు అమరావతి నాగమణి వున్నారు.